RNI No: APTEL /25/A2860


సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 62 | పేజీలు : 4 | గురువారం 3 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## నేపాల్‌లో జల ప్రళయం


- బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్
- నేపాల్‌లో వరదలకు జెహ్రే పవర్ సబ్ స్టేషన్ పూర్తిగా ధ్వంసం
- బురదలో కూరుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, యంత్ర పరికరాలు
- వివిధ ప్రాజెక్టుల వద్ద 900 మంది కార్మికుల ఆచూకీ గల్లంతు
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న భారత్, చైనా బృందాలు




# 2027 వరకు ఎల్‌నినో..

### డబ్ల్యూఎంఓ సంచలన హెచ్చరిక.. భారత్‌కు మరో వాతావరణ ముప్పు

- 100 శాతం కొనసాగింపు అవకాశముందని డబ్ల్యూఎంఓ అంచనా
- 2026 చివరికి తీవ్ర స్థాయికి చేరే అవకాశం
- పసిఫిక్ సముద్రంలో అసాధారణ వేడి
- భారత్‌లో ఇప్పటికే 16 శాతం వర్షపాతం లోటు
- దేశంలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం
- వ్యవసాయం, నీటి వనరులపై ఒత్తిడి ముప్పు




### అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో

# మంత్రుల ఫొటోలు లేకపోవడం సరికాదు



- వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో కనిపించని మంత్రి నిమ్మల ఫొటో
- నిమ్మల ఫొటోను ముద్రించకపోవడాన్ని తప్పుబట్టిన చంద్రబాబు
- భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని ఆదేశం

**అమరావతి**

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసుకోవడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు లేకపోవడం తీవ్రమైన పొరపాటని, ఇది ఏమాత్రం సరికాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఫొటోను ముద్రించకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా కఠిన జాగ్రత్తలు - మిగతా3లో

### మంత్రివర్గం నుంచి

# సురేఖ ఔట్

- రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం
- మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్
- ఈ బర్తరఫ్‌కు సంబంధించిన అధికారిక సిఫార్సును ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు పంపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం
- తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం
- పలు కీలక నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు చేపట్టింది.
- తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు
- చిన్నారెడ్డి స్థానంలో ప్రణాళికా సంఘం నూతన ఉపాధ్యక్షురాలిగా గద్వాల్ విజయలక్ష్మి
- తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరేళ్ల శారద



**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ అయ్యారు. ఈ మేరకు ఆమెను తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ బర్తరఫ్‌కు సంబంధించిన అధికారిక సిఫార్సును ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు పంపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. దీనితో పాటు పలు కీలక నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు సీఎం రేవంత్ నిర్ణయించారు. చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన ఉపాధ్యక్షురాలిగా నియమించారు. మరోవైపు, - మిగతా3లో



### కొండా సురేఖ వ్యవహారంపై రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- కొండా సురేఖ వివాదంపై స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని స్పష్టీకరణ
- కొండా సురేఖ చేసిన తప్పుల రికార్డు హైకమాండ్ వద్ద ఉందని వ్యాఖ్య
- పార్టీ తీసుకునే నిర్ణయానికి ఆమె కట్టుబడి ఉండాలని సూచన

# అక్టోబరు నుంచి కొత్త పింఛన్లు

- ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు
- తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్
- కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు



**అమరావతి**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. అర్హులకు కొత్త పింఛన్లు అందించాలని మంత్రులకు సూచించారు. కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అక్టోబరులోగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా త్వరగా పరిష్కరించి.. అన్ని స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేలా - మిగతా3లో

### ఇక బడి విద్యార్థుల వివరాలు

# డిజిటలైజేషన్




- అపార్ నమోదుపై విద్యాశాఖ ఫోకస్!
- హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలను మరింత క్రమబద్ధంగా నమోదు చేసేందుకు అమల్లోకి కొత్త విధానం
- ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు

**హైదరాబాద్**

విద్యార్థి వివరాలు ఒకసారి డిజిటల్‌గా నమోదైతే.. భవిష్యత్తులో అతడి విద్యకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడం మరింత సులభం కానుంది. ఆధార్ ద్వారా విద్యార్థి గుర్తింపును నిర్ధారించడంతో పాటు, అపార్ ద్వారా విద్యార్థి చదువు, మార్కులు, ప్రతిభ, సాధించిన పురస్కారాలు వంటి విద్యా వివరాలను ఒకేచోట అందుబాటులో ఉంచే అవకాశం ఉంటుంది. విద్యార్థుల వివరాలను నమోదు చేయడంలో ప్రధానంగా మూడు అంశాలపై అధికారులు దృష్టి - మిగతా3లో




### భారతీయులకు అమెరికా షాక్

- త్వరలో ఈబీ-1 గ్రీన్ కార్డుల జారీ నిలిపివేత
- కొన్ని వారాల్లోనే కోటా ముగియనుందని అమెరికా హెచ్చరిక
- అధిక డిమాండ్ వల్లే ఈ పరిస్థితి అని తెలిపిన స్టేట్ డిపార్ట్‌మెంట్
- ఇప్పటికే అందుబాటులో లేని ఈబీ-2 వీసాలు
- 12 ఏళ్లకు పైగా నిరీక్షణతో కొనసాగుతున్న ఈబీ-3 వీసా క్యూ

గురువారం 3 సెప్టెంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో ...
## జగన్‌తో వీరాంజనేయులు.

**పులివెందల సెప్టెంబర్ 03 సిమ వార్త.**



పులివెందుల పట్టణంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ భారతి పాల్గొన్నారు. వారితో కలిసి కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, చవ్వ దుశ్యంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు వారిని కలవడం జరిగింది. వారు మా యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో వారిని కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



# 60 రోజుల్లో....
# జల్ జీవన్‌తో జనానికి జలం!

**.....జల్ జీవన్ మిషన్ కింద త్రాగునీటి సరఫరా పనులను రెండు నెలల్లో వేగవంతంగా పూర్తి చేయాలి.**

**రూ, 40 కోట్లతో సాయి పావని కంపెనీ పనులు.... 31 గ్రామాలకు నీళ్లు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**

**......జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్రాగునీరు అందించాలి.**

**....రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత..**





అనంతపురం, సెప్టెంబర్ 03 : సీమ వార్త సాయంత్రం.

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం రాప్తాడు నియోజకవర్గంలో త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులపై ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ, అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లో చేపట్టిన పనుల పురోగతి, ఎంతవరకు పనులు పూర్తయ్యాయి, ఎక్కడెక్కడ పనులు చేపట్టాలి, తదితర అంశాలపై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వీలైనంత త్వరగా గ్రామాలకు త్రాగునీరు అందించాలన్నారు. జల జీవన్ పథకం కింద అనంతపురము రూరల్ మండలంలో సాయి పావని కంపెనీ 40 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించగా, ఇప్పటివరకు రూ.18 కోట్ల పనులు చేశారని, అందులో ఇప్పటివరకు 15 కోట్ల 50 లక్షల రూపాయల బిల్స్ ఇచ్చారని, 2 కోట్ల 50 లక్షలు బిల్స్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఇందులో ఇంకా 22 కోట్ల రూపాయల పనులు చేయాలన్నారు. ఆత్మకూరు మండలంలో సరస్వతి కంపెనీ 50 కోట్ల 43 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించగా, రూ.38 కోట్ల పనులు చేశారని, వారికి 34 కోట్ల బిల్స్ ఇచ్చారని, ఇంకా 12 కోట్ల 43 లక్షల రూపాయల పనులు చేయాలన్నారు. వారు ఆత్మకూరులో 10 గ్రామాలు, అనంతపురము రూరల్ పరిధిలో 4 గ్రామాలు, రాప్తాడులో 6 గ్రామాలలో పనులు చేస్తున్నారని, 50 శాతం పనులు చేసి మిగిలిన పనులు కాంట్రాక్టర్ పూర్తి చేయలేదన్నారు. సాయి పావని కాంట్రాక్టర్ వారు 31 గ్రామాలలో (కక్కలపల్లి కాలనీ, పాపంపేట, సజ్జల కాలువ, చిన్నంపల్లి, ఆలమూరు, కాటిగానికాలువ, రాచానపల్లి, జా.ఖ.యూనివర్సిటీ చుట్టూ గ్రామాలు వీటితో పాటు 19 గ్రామాలు) పనులు చేస్తున్నారని, ఇందులో 50 శాతం పనులు చేశారని, మిగిలిన పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చిన్న చిన్న రిపేర్ ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించి గ్రామాలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. పీఏబీఆర్ డ్యాం దగ్గర మెయిన్ పైప్ లైన్ 600 మీటర్లు పెండింగ్ లో ఉందన్నారు. పీఏబీఆర్ డ్యాం దగ్గర ఫిల్టర్ బెడ్స్ పనులు ఇప్పటివరకు మొదలు కాలేదని, డ్యాం దగ్గర క్లియర్ - మిగతా3లో





# పోషణ తో "వనిత "ఆదరణ....!!

**.....పోషణ వనిత కార్యక్రమానికి ఘనంగా శ్రీకారం.. .....జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభం**

**....10 మండలాల్లో 10,000 కుటుంబాలకు పోషకాహార అవగాహన**

**....100 మంది మహిళలకు స్వయం ఉపాధి ౘ ఆదాయ అవకాశాలు**

**.....స్థానిక చిరుధాన్యాలు, సంప్రదాయ ఆహార రకాల వినియోగానికి ప్రాధాన్యత.**

**.....ప్రతి ఇంటికి పోషణ ౖ ప్రతి మహిళకు అవకాశం ప్రతి సమాజానికి ఆరోగ్యం.. ....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి, సెప్టెంబర్, 03: సీమ వార్త సాయంత్రం.**

జిల్లాలో కుటుంబాల పోషకాహార స్థాయిని మెరుగుపరచడం, స్థానిక ఆహార వైవిధ్యాన్ని ప్రోత్సహించడం మరియు మహిళలకు పోషణ ఆధారిత జీవనోపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన "పోషణ వనిత" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఘనంగా ప్రారంభించారు. గణేష్ సర్కిల్ లోని సాయి ఆరామం నందు నిర్వహించిన ఈ ప్రారంభోత్సవంలో డిఆర్డిఏ పిడి నర్సయ్య, వాసన్ అసోసియేట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాముఖ్యత, లక్ష్యాలు మరియు అమలు విధానంపై కలెక్టర్ వివరాలను వెల్లడించారు.

**పోషకాహార అవగాహన -- ఆచరణ:** పోషణ వనిత కార్యక్రమం కేవలం సమాచార ప్రచారానికే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ ఆహారపు అలవాట్లలో ప్రత్యక్ష మార్పు తేవడానికి - మిగతా3లో

## "కాషాయం" పై పగ.....కదిరిలో "ప్లెక్సీ" ల "వార్"...!!

**.....కదిరిలో బీజేపీ నేతల ప్లెక్సీల చించివేతపై విచారణకు డిమాండ్.**

**కొంత కాలంగా కదిరిలో...**

**కూటమిలో కుమ్ములట..?**

**ప్లెక్సీ ల పై దాడి వెనుక...**

**అదృశ్య శక్తి ఎవరిది**



# తండాలకు మహర్దశ..!!

**........ రూ.3 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**....గిరిజన తండాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట**

**....రూ.3 కోట్ల ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం**

**.....నిధులు మంజూరు చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సవిత**

**పెనుకొండ సెప్టెంబర్ 3 సీమ వార్త సాయంత్రం.**



పెనుకొండ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా నియోజకవర్గంలోని అన్ని తండాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.3 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణిని సచివాలయంలో మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పెనుకొండ మండలంలోని మక్కాజపల్లి, కొండంపల్లి, గోనిపెంట తండాలతో పాటు గోరంట్ల మండలంలోని బీఎన్ తండా, కొమ్మలతండా, బూచేపల్లి తండా, భీమ్లా నాయక్ తండా, గంగంపల్లి తండా, దాసరిపల్లి తండా, మిషన్ తండాతో పాటు పెనుకొండ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నట్లు మంత్రి తెలిపారు. తండాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తొలగడంతో పాటు పారిశుధ్యం మెరుగుపడుతుందని మంత్రి సవిత పేర్కొన్నారు. గిరిజన తండాల్లో నివసించే ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాల సమగ్ర అభివృద్ధికి రూ.3 కోట్ల ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరు చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణికి మంత్రి సవిత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని అన్ని తండాల అభివృద్ధికి అవసరమైన మరిన్ని నిధులు తీసుకువచ్చి మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

సీమ వార్త సాయంకాలం

గురువారం
3 సెప్టెంబర్ 2026

# 60 రోజుల్లో....జల్ జీవన్‌తో జనానికి జలం..!!





-మొదటిపేజీ తరువాయి

వాటర్ సంపు నుండి ఆత్మకూరుకు పంపింగ్ చేసే మోటర్లు ఇప్పటివరకు ఆర్డర్ పెట్టలేదని, పి.నారాయణపురం మరియు పి.యాలేరు మధ్య హెచ్.ఎన్.ఎస్.ఎస్ కెనాల్ బ్రిడ్జి పనులు పూర్తికాలేదని, 50 శాతం పనులు జరిగాయని, ఆత్మకూరు గ్రామంలో ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్ పనులు మరియు సంపు పనులు ఇంకా పూర్తి కాలేదని, పంపురూము మరియు మోటర్లు పనులు కూడా పూర్తి కాలేదని, పంపనూరు మరియు చిన్నంపల్లి దగ్గర కట్టాల్సిన మినీ ట్యాంకుల పనులు కూడా పూర్తి కాలేదని, సత్యసాయి కార్మికులు జీతాలు రావట్లేదని, జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. త్రాగునీటి సరఫరా పనులు వేగవంతంగా చేపట్టినందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద త్రాగునీటి సరఫరా పనులను రెండు నెలల్లో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్.నినో విపత్కర పరిస్థితుల్లో జల్ జీవన్ మిషన్ పనులను రెండు నెలలలోగా వేగవంతంగా పూర్తి చేసి 30 గ్రామాలకు త్రాగునీరు అందించాలని ఆదేశించారు. మౌలిక వసతుల పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను



ఆదేశించారు. ప్రధానంగా పంపింగ్ హౌస్ వద్ద 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పంపింగ్ హౌస్ వద్ద కొత్త సాండ్ ఫిల్టర్లను అమర్చేందుకు చర్యలు చేపట్టాలని, దీనికి సంబంధించిన ఆర్డర్లను వెంటనే పూర్తి చేసి, రాబోయే 2 నెలల్లో పనులను చేపట్టాలనే లక్ష్యంగా పెట్టుకుని పూర్తి చేయాలన్నారు. సబ్‌కాంట్రాక్టర్ ద్వారా కిర్లోస్కర్ కంపెనీ పంప్ సెట్ల కోసం ఆర్డర్ ప్రక్రియ వేగవంతం చేయాలని, రాబోయే 3-4 రోజుల్లో పేమెంట్లు పూర్తి చేసి, అధికారికంగా ఆర్డర్ ఖరారు చేయాలన్నారు. సాండ్ ఫిల్టర్లు, పైప్‌లైన్ల డయామీటర్ పెంపు మరియు ఇతర సాంకేతిక మార్పులకు సంబంధించిన రివైజ్డ్ వర్కింగ్ ఎస్టిమేట్లకు వారంలోగా ఎస్ఈ / సీఈ స్థాయి అధికారుల నుండి ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కురుగుంట మరియు సిండికేట్ నగర్ పరిధిలోని మిగిలి ఉన్న 350 మీటర్ల చొప్పున పైప్‌లైన్ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఇబ్బందులు ఏవైనా ఉంటే స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలన్నారు.?తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున, పిఏఆర్‌బి డ్యామ్ నుండే మనకు ప్రధాన నీటి సరఫరా ఆధారపడి ఉందన్నారు. ప్రతినెల ఈ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రజలకు త్రాగునీటి ఎద్దడి కలగకుండా ఈ పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడమే ప్రాథమిక లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ పనులకు సంబంధించి పీఏబిఆర్ దగ్గర 2.5 ఎకరాల భూమి కావలసి ఉండగా, అందులో 75 సెంట్లు ఇవ్వడం జరగగా, ఇంకా 1.75 ఎకరాలు ఇవ్వాల్సి ఉండగా, వెంటనే త్వరగా ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దానితో పాటు ఒడ్డుపల్లి సబ్ స్టేషన్ వెనుకాల పిపిటి కట్టేందుకు 10 సెంట్లు కావలసి ఉండగా వెంటనే ఇవ్వాలని రెవెన్యూ అధికారులని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, రాప్తాడు డిఈ శ్రీధర్, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# పోషణ తో "వనిత "ఆదరణ....!!









-మొదటిపేజీ తరువాయి

కృషి చేస్తుంది. ప్రతి కుటుంబానికి వారి అవసరాలకు తగిన పోషకాహార సూచనలను ఆచరణాత్మకంగా అందిస్తారు.

**స్థానిక ఆహార రకాలకు ప్రాధాన్యత...**

మన ప్రాంతంలో సహజంగా దొరికే పోషక విలువలున్న ఆహార ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహిస్తారు.చిరుధాన్యాలు , పప్పు ధాన్యాలు, సంప్రదాయ వరి రకాలు.స్థానిక కూరగాయలు మరియు నాటు ఆకుకూరలు.

**మహిళలకు ఆదాయం ఌ స్వయం ఉపాధి...**

స్థానికంగా ఉండే మహిళలను 'పోషణ వనిత'లుగా ఎంపిక చేస్తారు. వీరు గ్రామీణ కుటుంబాలకు పోషణపై మార్గదర్శనం చేయడమే కాకుండా, పోషకాహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, విలువ జోడింపు మరియు విక్రయాల ద్వారా స్వయం ఉపాధి పొందుతారు. ప్రణాళిక ఌ లక్ష్యాలు (3 ఏళ్ల కార్యాచరణ),జిల్లాలోని 10 మండలాల్లో 10,000 కుటుంబాలను తొలి విడతలో కవర్ చేయడం.వచ్చే 3 ఏళ్లలో 100 మంది మహిళలను 'పోషణ వనితలు'గా తీర్చిదిద్ది వారికి శిక్షణ, మార్గదర్శకత్వం అందించడం.గ్రామస్థాయిలో ఆహార ఉత్సవాలు, వంటకాల ప్రత్యక్ష శిక్షణలు, నిపుణుల సలహాలు, అవగాహన సదస్సులు నిర్వహించడం.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సెర్ఫ్ , మహిళా ఌ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు స్వాసన్ సంస్థ మరియు గ్రామ సమైక్యలు కలిసికట్టుగా పనిచేస్తాయి. "ప్రతి ఇంటికి పోషణ ౖ ప్రతి మహిళకు అవకాశం ౖ ప్రతి సమాజానికి ఆరోగ్యం" అనే నినాదంతో గ్రామీణ స్థాయిలో స్థిరమైన, స్వయం ఆధారిత ఆహార భద్రతా వ్యవస్థను నిర్మించడమే పోషణ వనిత ముఖ్య ధ్యేయం.ఈ కార్యక్రమం లో డిఆర్‌డిఎ పిడి నరసయ్య,ఎల్డిఎమ్ ఫనింద్ర కుమార్,ఐసిడిఎస్ పిడి ప్రమీల,వ్యవసాయం డిఎఓ కృష్ణయ్య,డిప్యూటీ డిఎంఌహెచ్ఓ సునీల్ మరియూ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బావిలో పడి వివాహిత మృతి





**ఓబులదేవరచెరువు (సెప్టెంబర్4)సీమవార్త: సాయంత్రం.** ఓడి చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లచెరువు పల్లి గ్రామానికి చెందిన లక్కసాని ఉషారాణి (37) బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.గురువారం టమోటా పంట పొలం వద్దకు భర్త ప్రతాపరెడ్డి ఉషారాణిలు కలిసి వెళ్లారు.అయితే పని ముగించుకొని ఇంటికి వచ్చిన భర్త ఎంతసేపటికి భార్య రాకపోవడంతో తిరిగి పొలం వద్దకు వెళ్లి పరిశీలించగా భార్య ఉషారాణి బావిలో పడి మృతి చెందినట్లు గుర్తించారని ఎస్సై తెలిపారు.అయితే ఉషారాణికి ఫిట్స్ వ్యాధి అప్పుడప్పుడు వచ్చేదని కుటుంబ సభ్యులు వివరించారన్నారు.ఈ కారణం చేత ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందినట్లు గుర్తించారని ఆయన అన్నారు.అయితే ఈ సంఘటనపై ఎలాంటి అనుమానం లేదని ఉషారాణి తండ్రి సోమశేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వెల్లడించారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపుపై గ్రామసభలు




**డి హిరేహల్ సెప్టెంబర్ 03 సీమవార్త సాయంకాలం :** డీ.హిరేహాల్ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ఎంపీడీవో, తహసీల్దార్‌ల ఆధ్వర్యంలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు--2026కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు కోసం గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామా ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులు , సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఈ గ్రామసభలకు గ్రామ ప్రజలు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు.

## ఇద్దరు లారీ డ్రైవర్లకు
## రూ 10 వేలు చొప్పున జరిమానా

**లిమద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన శిక్ష,జరిమానా తప్పదు**

**లిఎస్సై మల్లికార్జున్ రెడ్డి**



**ఓబులదేవరచెరువు (సెప్టెంబర్4)సీమవార్త సాయంత్రం :** మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరు లారీ డ్రైవర్లకు కదిరి కోర్టు 10వేలు చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై మల్లికార్జున్రెడ్డి తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడుపుతున్న అనిల్ యాదవ్,రాజు యాదవ్ అనే లారీ డ్రైవర్లకు తనిఖీలు నిర్వహించి మద్యం తాగినట్లు గుర్తించామన్నారు. వీరిపై కేసులు నమోదు చేసి కదిరి కోర్టుకు గురువారం హాజరు పరచగా అక్కడ చెరో రూ.10,000చొప్పున జరిమానా విధించారన్నారు. ఇటీవల వాహన డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు మద్యం తాగి పట్టుపడితే జరిమానా తో పాటు శిక్ష తప్పదు అన్నారు.డ్రైవర్లు వారి కుటుంబ సంక్షేమం కోసం మద్యం తాగకుండా వాహనాలు నడపాలని సూచించారు.మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇలాంటి అలవాటు మానుకోవాలని పేర్కొన్నారు.

## రేపు మెగా ఉచిత వైద్య శిబిరం.



**ముదిగుబ్బ సెప్టెంబర్3 సీమ వార్త సాయంత్రం.** ముదిగుబ్బ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ క్లినిక్ నిర్వాహకులు పీఈ పనింద్ర గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ మెగా వైద్య శిబిరంలో ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుంది. జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ అభిషేక్ సుంకు వైద్య సేవలు అందించనున్నారు. ఈ శిబిరంలో బీపీ షుగర్ ఉచితంగా పరీక్షలు నిర్వహించబడును. రక్త పోటు, విష జ్వరం, కిడ్నీ లివర్ సమస్యలు తదితర సమస్యలు బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్య మెగా శిబిరాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## "కాషాయం" పై పగ.....
## కదిరి లో "ఫ్లెక్సీ" ల "వార్"...!!



**కదిరి సెప్టెంబర్ 3 సీమ వార్త సాయంత్రం.** కదిరిలో ఈ నెల 5వ తేదీన జరగనున్న బీజేపీ ర్యాలీకి సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలు, ఫోల్డర్లను గుర్తుతెలియని వ్యక్తులు చించివేసిన ఘటనపై బీజేపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.బీజేపీ జాతీయ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ , రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ , ఇతర ముఖ్య నేతలు కదిరికి రానున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరం అని నేతలు అన్నారు.ఈ ఘటనకు రాజకీయ విభేదాలు సృష్టించడం కోసం ఎవరో ఉద్దేశపూర్వకంగా చేశారని బీజేపీ నేతలు అనుమానాలు వ్యక్తంచేశారు. అయితే, ఈ అంశంపై స్పష్టత రావాలంటే సమగ్ర విచారణ అవసరమని స్థానికంగా నేతలు డిమాండ్ చేశారు.కావున, ఈ ఘటనపై తక్షణమే విచారణ చేపట్టి, ఫ్లెక్సీలు, ప్రచార సామగ్రిని చించివేసిన వ్యక్తులను గుర్తించేందుకు సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానిక బీజేపీ రాష్ట్ర నేతలు బీజేపీ ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుటాగుళ్ళ వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి డిమాండ్ చేశారు.విచారణలో బాధ్యులు ఎవరైనా గుర్తితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని బీజేపీ నేతలు జిల్లా పోలీసుల ఉన్నతాధికారుల వారు డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా కూటమి ప్రభుత్వంలోని అధికార తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ నాయకుల మధ్య విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఫ్లెక్సీలో ధ్వంసం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# పేద ప్రజల మధ్య పార్థుని సంబరాలు





గోరంట్లలో...హిందూపురం ఎంపీపీ పార్థసారథి జన్మదిన వేడుకలు.

ఆసుపత్రి ఆవరణలో కేక్ కటింగ్, పేదలకు అన్నదానం.

పాల్గొన్న టిడిపి నేతలు.... అశ్వర్థ రెడ్డి, కొత్తపల్లి నరసింహులు, నీలకంఠారెడ్డి, మఠం శ్రీనివాసులు.

**గోరంట్ల సెప్టెంబర్ 3 సీమ వార్త సాయంత్రం.** హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి జన్మదిన వేడుకలు పేద ప్రజల మధ్య గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎంపీ పార్థసారథి 67వ పుట్టినరోజు పురస్కరించుకొని గోరంట్ల మండల టిడిపి నాయకులు అశ్వత్థ రెడ్డి, కొత్తపల్లి నరసింహులు, నీలకంఠారెడ్డి, పులేరు మఠం శ్రీనివాసులు, నరేంద్ర రాయల్ తదితరుల ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీ పార్థసారథి పేరిట ప్రత్యేకంగా తయారుచేసిన కేకును నాయకులు డాక్టర్ వినోద్ చేతులమీదుగా కట్ చేసి పార్థసారథి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డిపల్లి ప్రభాకర, మల్లాపల్లి ఫిరోజ్,కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, బిగ్ బాస్ రామాంజనేయులు, నరసురాం, మరువపల్లి వెంకట రంగారెడ్డి, రంగయ్య, సైకిల్ షాపు అమానుల్లా, రెడ్డిచెరువు పల్లి శ్రీనివాసులు, మల్లాపల్లి నాగేంద్ర, ఎస్ వి నారాయణ, రెడ్డప్ప, కార్తీక్ యాదవ్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి సర్వే చేయించి న్యాయం చేయండి.

రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు.

జిల్లా కలెక్టర్ స్పందించాలని వేడుకోలు.

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 03 సాయంకాలం సీమ వార్త** : మా భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ రావులచెరువు గ్రామానికి చెందిన బాధితులు జిల్లా కలెక్టర్ కు విన్నపం చేసుకుంటూ, రెవెన్యూ అధికారులను ఏళ్ల తరబడి పలుకరిస్తూ, పలుమార్లు అర్జీలు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమ భూమికి సర్వే నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. బాధితుల వివరాల మేరకు, ధర్మవరం మండలం రావులచెరువు గ్రామానికి చెందిన కురుబ పెద్ద ఎల్లప్పకు గతంలో సుమారు 10 ఎకరాల పట్టా భూమి ఉండేది. ఆయనకు ఐదుగురు కుమారులు ఉండగా,ఒక్కొక్కరికి రెండేసి ఎకరాల చొప్పున భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ క్రమంలో ఐదుగురిలో ఒకరైన ఎల్లప్ప తనకు చెందిన రెండు ఎకరాల 20 సెంట్ల భూమిని అదే గ్రామానికి చెందిన దాది నరసింహారెడ్డికి విక్రయించినట్లు పేర్కొన్నారు. అయితే మిగిలిన నలుగురికి చెందిన భూమిపై కూడా హక్కు





కల్పించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితులు ఆరోపించారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్లకు పలుమార్లు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు.మా సమస్యపై స్పందించి, జిల్లా కలెక్టర్ భూ సమస్యను పరిష్కరించాలని కోరుకున్నామని,స్పందించిన కలెక్టర్ ఆర్డీఓ, తహసీల్దార్, మండల సర్వేయర్‌లను ఆదేశించినట్లు బాధితులు పేర్కొన్నారు. అయినప్పటికీ ధర్మవరం మండల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు తమ సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో సర్వేయర్లు వచ్చి భూమిని పరిశీలించినప్పటికీ పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి హద్దులు చూపించకుండా వెళ్లిపోయారని వాపోయారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఎస్‌లోనూ ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. తాజాగా తహసీల్దార్ కార్యాలయం నుంచి బుధవారం తమ భూమిని సర్వే చేస్తామని నోటీసు అందినట్లు బాధితులు చెప్పారు. దీంతో ఉదయం 10 గంటల నుంచి సర్వేయర్‌కు ఫోన్ చేస్తున్నా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ పలుమార్లు సర్వే చేస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి సర్వే నంబర్ 458-3లో తమ భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేయించి, హద్దులు నిర్ధారించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## క్రిష్ణాష్టమి వేడుకలకు రావాలని ఆహ్వానం



**సోమందేపల్లి సెప్టెంబర్ 3 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో రేపు సరస్వతి విద్యా మందిరంలో జరిగే కృష్ణాష్టమి వేడుకలకు రావాలని మాజీ సర్పంచ్, మాస్టర్ వీవర్ డిసి ఈశ్వరయ్యను ఆహ్వానం పలికారు. గురువారం డీసీ ఈశ్వరయ్య నివాసంలో సరస్వతి విద్యా మందిరం ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి మరియు ఉపాధ్యాయురాలు కలిసి దంపతులతో రావాలని కోరారు. అనంతరం బీజేపీ నాయకులు ఎస్. పార్థసారథి రెడ్డి, రబ్బర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రాజమణిని మండలంలోని పలువురు ముఖ్యులను ఆహ్వానించారు.

## వైఎస్సార్‌కు వి.ఆర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులు

వైఎస్సార్ ఆశయాలే శిరోధార్యం - వి.ఆర్ రామిరెడ్డి

**తాడిపత్రి సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం:** దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వి.ఆర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా వి.ఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలే తమకు శిరోధార్యమని అన్నారు. యుగానికి ఒక్కడు, మరపురాని మహానాయకుడు వైఎస్సార్ అని, 72 జల ప్రాజెక్టులతో జలయజ్ఞం చేసిన అపర భగీరథుడు, పేదల పెన్నిధి ఆయన అని కొనియాడారు. "నేనున్నాను" అనే మాటతో పేదలకు కొండంత అండగా నిలిచిన మహోన్నతుడు వైఎస్సార్ అని, ఆయన స్ఫూర్తిని జాతి మనుగడ ఉన్నంతవరకు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న అడవి పంది:

......బైక్ చోదకుడి మృతి.

**పావగడ సెప్టెంబర్ 3 సీమ వార్త సాయంత్రం.** అడవి పంది ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో బైక్ చోదకుడి మృతి చెందిన ఘటన తాలూకాలోని బొమ్మతనహళ్లి సమీపంలో జరిగింది.తాలూకాలోని కోటగుడ్డ గ్రామానికి చెందిన మారుతి (34) మృతుడు.మారుతి పట్టణంలో టీ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆగస్టు 25న రాత్రి 7.30 గంటల సమయంలో కోటగుడ్డకు వస్తుండగా బొమ్మతనహళ్లి గ్రామ సమీపంలో ఇటుక ఫ్యాక్టరీ దగ్గర రోడ్డు ఎడమవైపు బైక్‌పై వెళ్తుండగా, కుడివైపు నుంచి అడవి పంది ఒక్కసారిగా రోడ్డుకు అడ్డంగా రావడంతో బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైంది.వెంటనే అంబులెన్స్‌లో పావగడ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం వైద్యుల సలహా మేరకు తుమకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని ఆస్టర్ ఆర్.వి ఆసుపత్రిలో చేర్పించగా, సెప్టెంబర్ 2న సాయంత్రం చికిత్స ఫలించక మారుతి మృతి చెందాడు.ఈ సంబంధంగా మృతుడి బంధువు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

## నా జీవితం తెలుగుదేశం పార్టీకే అంకితం

పార్టీ మారారంటూ నాపై దుష్ప్రచారం తగదు

టిడిపి కార్యకర్త ఎద్దుల శ్రీనివాసులు



**ఓబులదేవరచెరువు (ఆగస్టు4)సీమవార్త సాయంత్రం:** గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ కార్యకర్తగా కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు పని చేస్తున్నానని... అయితే కొంతమంది పార్టీ మారారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని కొండకమర్ల గ్రామపంచాయతీ మునెప్పగారిపల్లి చెందిన ఎద్దుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి టిడిపి వీడేది లేదని జీవితాంతం ఇదే పార్టీ లోనే కొనసాగుతానని ఆయన పేర్కొన్నారు. గురువారం విలేకరులతో శ్రీనివాసులు మాట్లాడుతూ... ఇటీవల కొంతమంది నాపై పార్టీ మారినట్లు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తి కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి గారి గెలుపు కోసం నా శక్తికి మించి శ్రమించానన్నారు. అయితే కొంతమంది కావాలని టిడిపిలో లేరని అసత్య ప్రచారం చేస్తూ అవాస్తవాలు సృష్టిస్తున్నారు.నాకు పార్టీలో ఉన్న గుర్తింపును దెబ్బతీయాలనే ఇలాంటి అసత్యాన్ని ఆయన ఖండించారు.పుట్టపర్తి జిల్లా పార్టీ నాయకులు ఈ విషయాన్ని గమనించి నన్ను ఆదుకోవాలని కోరారు. ఎప్పటికీ టిడిపి సైనికుడి లాగే పని చేస్తానన్నారు.

## అట్టహాసంగా ఎంపీ జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి సెప్టెంబర్ 3 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని భగీరథ కళ్యాణమండపంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీ జన్మదిన వేడుకలకు ఆయన అభిమానుల నడుమ పార్థసారథి అల్లుడు శశి భూషణ్ పటేల్ హాజరై కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బోర్వెల్ గోపాల్, మారుతి, సుబ్బమ్మ, రామచంద్ర, అశ్వర్థ,ఉప్పర రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సంబరాల...."ప్రగతి"లో ప్రతిభ చూపిన స్టూడెంట్స్.

....కృష్ణాష్టమి సందడిలో....ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల విద్యార్థులు.







**పెనుకొండ, సెప్టెంబర్ 3: సీమ వార్త సాయంత్రం.** ప్రగతి, గ్లోబల్ జెన్ సీబీఎస్ఈ పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలతో అలరించగా, నృత్యాలు, భజనలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడమే ఇటువంటి వేడుకల ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.కార్యక్రమంలో చైర్మన్ శ్రీ యు. శ్రీనివాసులు, చైర్‌పర్సన్ శ్రీమతి వై. మంజువాణి, డైరెక్టర్లు శ్రీ ఎస్. సాయిశ్రీధర్, శ్రీమతి ఎస్. సాయి సృజన, ప్రిన్సిపల్స్ శ్రీ శ్రీనుబాబు వుసా, శ్రీ వెంకట సాయినాథ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈడిగల ఆణిముత్యం శ్రావణి.

.....ఎంబీబీఎస్ సీటు సాధించిన గోరంట్ల ఈడిగ గౌడ బిడ్డకు శుభాకాంక్షలు.





**గోరంట్ల సెప్టెంబర్ 3 సినిమా వార్త సాయంత్రం.** గోరంట్ల గ్రామానికి చెందిన ఈడిగ శ్రావణి ఈ సంవత్సరం జరిగిన నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంబిబిఎస్ సీటు సాధించడంపై గోరంట్ల మండల ఈడిగ, గౌడ సంఘం నాయకులు శ్రావణి ని అభినందించారు. ఆర్ వి ఎస్ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సస్ , చిత్తూర్ కాలేజీ లో ఎంబిబిఎస్ ఫేస్ -1 లో ప్రభుత్వ సీటు పొందినట్లు తెలిపారు.తల్లి దండ్రులు లావణ్య, నారాయణ స్వామి (ఆటో డ్రైవర్)మరియు పెదనాన్న, పెద్దమ్మ మాధవి, జయకుమార్ కి ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నాయకులు అభినందనలు తెలియ జేస్తున్నాము, ఈ కుటుంబానికి రేణుక ఎల్లమ్మ దేవి ఆశీస్సులతో, పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాము.

## 90 రోజులైనా...వేరు"శని"గకు బుద్దేది.

**6 ఎకరాల్లో లక్ష ఖర్చు చేసి....కే సిక్స్ సాగు చేస్తే చేతి కందింది కన్నీళ్లే.**

**పంట దిగుబడిని నమ్ముకున్న కుటుంబానికి కన్నీళ్లే మిగిలాయి.**

**చుండూరు వాండ్లపల్లి రైతు వద్దే వెంకట్రాముడు ఆవేదన.**





**గోరంట్ల సెప్టెంబర్ 3 సీమ వార్త సాయంత్రం.** సకాలంలో వర్షాలు కురుస్తాయని ఆశపడి నమ్ముకున్న పంట కోసం అప్పుచేసి మెట్ట నెలలో ఆరు ఎకరాలు వేరుశనగ పంట సాగు చేస్తే వర్షాలు కురవక వేసిన పంట ఎదగలేక మరుగుజ్జుగా మారి ఎండకు ఎండి తీవ్రం మస్తాన్ని కలిగించిందని ఆ బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వివరాల్లోకెళితే గోరంట్ల మండలం కమ్మవారి పల్లి పంచాయతీ పరిధిలోని చుండూరు వాండ్లపల్లి గ్రామానికి చెందిన రైతు వద్దే వెంకటరాముడు తనకు ఉన్న ఆరు ఎకరాల పొలంలో కే సిక్స్ రకం వేరుశనగ విత్తనాలు గత 90 రోజుల క్రితం తన పొలంలో విత్తినానని అయితే సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మూడు నెలల గడుస్తున్నా చేతికందాల్ చిన్న పంట మరుగుజ్జుగా మారి రోజురోజుకు ఎండిపోయి తీవ్ర నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ పంట నష్టంతో దాదాపుగా లక్ష రూపాయల దాకా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881